



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 11 అక్టోబర్ 2024 : పేజీలు 8





### రాజంపేట రెవెన్యూలో...

# సమాంతర ప్రభుత్వం

## (రేపటి నుండి వరుస కథనాలు)

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ రెవెన్యూ డిపార్టు మెంటులో సబ్ రిజిస్ట్రారుగా తన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన ఓ వ్యక్తి పాతికేళ్లుగా రాజంపేట రెవెన్యూలో సమాంతర ప్రభుత్వం నడుపుతున్నాడు. ప్రభుత్వం ఏదున్నా, పాలకులుగా ఎవరున్నా ఆయన హవాకు ఎలాంటి ఇబ్బందీ రాలేదు. ఇప్పటికీ అదే పరిస్థితి కొనసాగుతూనే ఉంది. నకిలీ స్టాంపులు తెచ్చి నచ్చిన భూములు రాసుకోవడం, పాత రికార్డులు తీసేసి కొత్త రికార్డులు పెట్టడం, నకిలీ వ్యవస్థలు ఏర్పాటు చేసి కావాల్సిన భూములను రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, అబద్ధాలు, అర్థసత్యాలతో నివేదికలు తయారు చేయించడం, దొంగ సంతకాలు పెట్టేసి దబాయిం చడం, చెరువు తొట్టెలను కబ్జా చేయడం, చెరువును చెరువుతొట్టిగా చూపించడం, కొత్త సర్వే నెంబర్లు పుట్టించి ప్రభుత్వ భూములను కొట్టేయడం వంటి లెక్కలేనన్ని తప్పులు అలవోకగా జరిగిపోయాయి. ఆయన ప్రలోభాలకు అధికారులు ఎంతగా లొంగిపోయారంటే విస్తృత అధికారాలను కూడా విచ్చలవిడిగా వాడేశారు. వీటన్నింటినీ ఆధారాలతో సహా రేపటి నుంచి ప్రచురిస్తున్నాం.

## పరిశుభ్రతలో గ్రామస్తుల భాగస్వామ్యం అత్యంత ముఖ్యం

జాయింట్ కలెక్టర్ అదితి సింగ్..

5లో

## సొంత డబ్బుతో ఎకరం ఆట స్థలాన్ని కొనిచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలం మైసూరు వారిపల్లి గ్రామంలోని పాఠశాలకు ఎకరం ఆట స్థలం ఇస్తానని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట ఇచ్చాడు. ఇచ్చిన మాట ప్రకారం పవన్ కళ్యాణ్ రూ.60 లక్షలు సొంత డబ్బుతో పాఠశాలకు ఎకరం ఆట స్థలాన్ని కొని, మైసూరవారిపల్లి పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చాడు.





చిన్నమండెం తొగటపల్లిలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో **శ్రీ మహిషాసుర మర్దిని అంకరనణలో అమ్మవారు** . ఈ సందర్భంగా ఉభయ దాతలు రామమూర్తి స్వామి వారి కుటుంబ సభ్యులు, మధుసూదన్ రావు (యూఎస్ఏ) కిరణ్మయి, అశ్విక, ఐరాలు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## కూటమి ప్రభుత్వంలో నిత్యావసర ధరల పెరుగుదల

### వైయస్సార్సీపి పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలు - ఆర్‌డిఓ వినతి పత్రాన్ని అందించిన వైకాపా శ్రేణులు





పులివెందుల, మేనేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వంలో సామాన్య ప్రజల నడ్డి విరిచే విధంగా ఉన్న నిత్యావసర ధరల పెరుగుదల కు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు తదుపరి ఆర్డీవోకి కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పట్టణ కన్వీనర్ హల్ గంగాధర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పత్రికా ముఖంగా మాట్లాడుతూ వైయస్ఆర్ జిల్లా లోని పులివెందుల ప్రాంతం వ్యవసాయ ఆధారిత ప్రాంతంగా ప్రాచుర్యం పొందింది, ఇక్కడ కూలీలు, సన్న, చిన్న కారు రైతులు, దిగువ మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా జీవనం సాగిస్తున్నారు, అయితే నాలుగు నెలలుగా కూరగాయలు, వంటనూనె, కంది పప్పు, మినప పప్పు, సెనగపప్పు, బియ్యం మొదలైనటువంటి నిత్యావసర సరుకుల ధరలు నియంత్రణ లేకుండా విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు జీవనం సాగించే పరిస్థితి లేకుండా పోయింది, ప్రభుత్వ ప్రతినిధులు ఎవ్వరు ఈ విషయం పై దృష్టి సారించకపోవడం బాధాకరం. ధరల పెరుగు దలపై ఇకనైనా దృష్టి సారించి, పేద, సామాన్య ప్రజల పై భారం పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రజల పక్షాన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుందని కార్యక్రమంలో మున్సిపల్ రెండవ వైస్ చైర్మన్ హఫీజ్, జెసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, కో ఆప్షన్ చంద్రమౌళి, కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి, కౌన్సిలర్లు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి హరిజనవాడలో గ్రామోదయ నగరోదయం కార్యక్రమం



పులివెందుల రురల్, మేజర్‌న్యూస్ : గ్రామోదయ నగరోదయం ఎర్రబెల్లి హరిజనవాడ ఐసిడిఎస్ పి.డి. స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీ ఎస్సీ కాలనీలో సమస్యలను వీధి వీధి తిరుగుతూ గ్రామ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.వాటిలో బాగంగా సమస్యలను వివరిస్తున్న బిజెపి ఎస్సీ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామములో వివిధ సమస్యలు చాలా ఉన్నాయి వీధిలైట్లు లై కె.వి కరెంట్ ఊరులో ఉన్నందున ప్రజలకు ఇబ్బంది జరుగుతుందని ఈ కె.వి లైన్ మార్చాలని వీధులు పరిశుభ్రంగా ఉండాలని నేటి సమస్య ఉండకూడదని డ్రైనేజీ కాలువలుకున తీయాలని వివిధ సమస్యలను కోరడమైనది ఈ కార్యక్రమములో ఎంపీపీ వరలక్ష్మి సర్పంచ్ సర్పంచ్ మౌనిక ఎమ్మార్పీఎస్ రామచంద్ర ఈ కార్యక్రమంలో వివిధ అధికారులు పాల్గొన్నారు.

# కంటి చూపు కాపాడుకోవడం విధి

## డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె, మేజర్‌న్యూస్: కంటి చూపును కాపాడుకోవడం ప్రతిఒక్కరి విధి అని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా స్నేహిత అమృత హస్తం నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షుడు కంటి రాజును కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ సర్వేంద్రియాం నయనం ప్రధానం, భగవంతుడు ప్రసాదించిన కంటిచూపు మన నిధి, దీన్ని కాపాడుకోవడం మన విధి అన్నారు. కంటిచూపు బాగుండాలంటే తీసుకునే ఆహారంలో విటమిన్ ఏ సమృద్ధిగా ఉండాలన్నారు. దీపావళి, హెూలీ పండుగల్లో, అలాగే టీవీ, కంప్యూటర్ చూసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చనిపోయాక నేత్రదానం చేసి అంధులకు కంటిచూపును ప్రసాదించి, మరణించి జీవించాలని అన్నారు. ప్రముఖ సంఘ సేవకుడు కంటి రాజు పేదవాడు అయినప్పటికీ నేత్రదానాన్ని, రక్తదానాన్ని ఒక ఉద్యమంగా చేపట్టడం అభినందనీయమన్నారు. డాక్టర్ సుబ్రమణ్యం, దృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, ఆరుశేర్ల సుబ్బరాయుడు, వేమయ్య, వేమారాజా, బద్రీ, వెంకటేష్, మాస్, నాగరాజు, రవి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్ శాఖ డీఇని కలిసిన టిడిపి నాయకులు




వేంపల్లె మేజర్ న్యూస్: ఇటీవల బదిలీపై వచ్చిన పంచాయతీ రాజ్ శాఖ డీఇ సుధాకర్ రెడ్డిని మండల టిడిపి నాయకులు కలిశారు. గురువారం డీఇ కార్యాలయంలో మాజీ ఎంపిటిసి జీవి రమణతో పాటు ఇడుపులపాయ క్లస్టర్ ఇంఛార్జి పోతిరెడ్డి శివ, భానుకిరణ్, కోనేటి మహేష్ లు కలిసి, అభినందనలు తెలిపారు. మండల అభివృద్ధి కార్యక్రమాల్లో తమ వంతు కృషి చేయాలని డిఇని వారు కోరారు. పనుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు అభ్యర్థించారు.

# వైద్యాధికార, సిబ్బంది సేవలు ప్రశంసనీయం



ముద్దనూరు, మేజర్‌న్యూస్: డెంగీ జ్వర లక్షణాలకు కారణమైన ఆయా ప్రాంతాలను ముద్దనూరు వైద్యాధికార సిబ్బంది ఆణువణువు గాలించి చర్యలను చేపట్టారు. పరిసరాల పరిశుభ్రత అలాగే డెంగ్యూ జ్వరాల కారణమైన దోమలను, వాటి లార్వాను వాటి అభివృద్ధికి కారణమైన ఏ వస్తువు వదలడం లేదు. ప్రతి ఇంటిని, పరిసర ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మరీ చర్యలను చేపడుతున్నారు. ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కరిష్మా, ప్రభుత్వ వైద్యుడు శ్రీకాంత్ లు జ్వరాలు సోకిన ప్రతి ఒక్కరికి ముందుగా రక్త పరీక్షలను చేయించి ఆ అనంతరం వైద్య సేవలను అందిస్తున్నారు. డాక్టర్ల ఆదేశాల మేరకు ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల ముద్దనూరు పట్టణంలోని ఆరవ వార్డులో 150 ఇళ్లల్లో లార్వా సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ప్రతి ఇంటిలో ఫీవర్ సర్వే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇదిలా ఉండగా గురువారం ముద్దనూరు ల్యాబ్ టెక్నీషియన్ జాసన్ వైద్య సిబ్బందితో కలిసి ఆరవ వార్డులోకి వెళ్లి అక్కడే రక్త పరీక్షల కార్యక్రమాన్ని చేపట్టారు. డెంగ్యూ ఎన్ఎస్1 పరీక్షలు చేశారు. హెల్త్ సూపర్వైజర్ శోభకుమారి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందరూ కలిసి వెళ్లి ఆరో వార్డు లో దోమల వృద్ధి అయ్యేందుకు కారణమైన తొట్లు, రబాణాలరోళ్ళు తదితర వాటిని పూర్తిగా గాలించి దోమలు వృద్ధి కాకుండా జాగ్రత్తలను చేపట్టారు. మురికి కాల్వలో అబేట్ ద్రావణం పోసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి అపరిశుభ్రంగా ఉన్న ఆయా ప్రాంతాల్లో సున్నం, బ్లీచింగ్ పౌడర్ చల్లి, దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆరో వార్డులో జ్వరా లను లేకుండా చేసేందుకు అటు ప్రభుత్వ వైద్యులు, వారి ఆదేశాల మేరకు ఇటువైద్యాధికార సిబ్బంది సమిష్టిగా ప్రజారోగ్య పరిరక్షణకై చర్యలను చేపడుతూ ఆరోగ్య సేవలను అందించడం జరుగుతోంది.

# రైలు కింద పడి వ్యక్తి మృతి



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం లోని వేమలూరు గ్రామానికి చెందిన నడివీధి పెద్ద బ్రహ్మయ్య కుమారుడు నడివీధి నవీన్ 20 సం. బుధవారం భాకరాపేట - కనుమలోపల్లె రైల్వే లైన్ సమీపంలో ఎదురుగా వస్తున్న రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు వెంటనే సమాచారం తెలుసుకున్న అట్లూరు వైసీపీ మండల కన్వీనర్ ముడమాల ప్రభాకర్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధా దృష్టికి తీసుకెళ్లి ఎమ్మెల్యే తో కలిసి కడప రిమ్స్ లోని మార్చురీ గదికి వెళ్లి భౌతిక దేహాన్ని సందర్శించి వెంటనే పోస్టుమార్టం చేయాలని సంబంధిత వైద్యాధికారులను ఎమ్మెల్యే సుధా ఆదేశించడంతో త్వరితగతిన వైద్యాధికారులు స్పందించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు మృతునికి అమ్మానాన్న ముగ్గురు అక్కలు ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు

# బోనాల గ్రామంలో గ్రామోదయం - నగరోదయం



లింగాల, మేజర్‌న్యూస్:లింగాల మండలంలోని బోనాల గ్రామంలో గురువారం గ్రామోదయం, నగరోదయం కార్యక్రమంలో స్పెషలాఫీసర్ మురళీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుండి పల్లెలలో గ్రామోదయం, పట్టణాలలో నగరోదయం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం ఏమనగా ప్రతి గురువారం మండలంలోని అన్ని శాఖల అధికారులు ఒక్క గ్రామ పంచాయతీలో పర్యటించి ఆ గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీస్తారన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆ గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నాం అని అన్నారు. అలాగే తాసిల్దార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ హౌసింగ్ లేఔట్లను పరిశీలించామన్నారు. మధ్యలో ఆగి ఉన్న హౌసింగ్ పనులను వెంటనే పూర్తి చేయండి డిసెంబరు జనవరి లోగా పనులు పూర్తయ్యేలా చూడండి హౌసింగ్ బిల్లులు తొందరగా పడతాయని ఆయన అన్నారు. లేదంటే మార్చి బడ్జెట్లో మీ యొక్క బిల్లులు రిటర్న్ వెళ్ళిపోతాయని హౌసింగ్ యజమానులకు ఆయన వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండలం స్పెషలాఫీసర్ మురళి మోహన్ రెడ్డి, ఎంపీడీవో,శ్రీనివాసులు రెడ్డి, తాసిల్దార్, ఈశ్వరయ్య, ఏవో లోకేశ్వరరావు, ఈ పి ఆర్ మనోహర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ రామసూరారెడ్డి, ఎస్ డి ఎస్ సూపర్వైజర్లు శ్రావణి, వెంకటలక్ష్మి,ఆ గ్రామ నాయకులు,సచివాలయ సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది,ఆశ వర్కర్లు, ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మద్యం షాప్ టెండర్లలో ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలి



కలసపాడు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం నూతనంగా మద్యం షాపుల నిర్వాహణకు విడుదల చేసిన టెండర్లలో ఎస్సి కేటగిరీలుగా రిజర్వేషన్లు కల్పించాలని మాదిగ దండోరా జిల్లా నాయకులు మల్లి కార్జున, సగిలి వరకుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపులు నిర్వహణకు టెండర్లు పిలిచి అందరికి ఒకటే వర్తింపజేయాలని చూడటం సరికాదన్నారు.ఎస్సిలు అగ్రకులాల వారితో పోటీ పడలేనందున వారికి సపరెటుగా రిజర్వేషన్లు ఇచ్చి రెండులక్షల డిపాజిట్‌లో రాయితీలు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.టెండర్లు తేదీని మార్చి రిజర్వేషన్లు అమలుచేసిన తర్వాత టెండర్లు తెరవాలని కోరారు. లేకుంటే పెద్దఎత్తున ఆందోళనలకు దిగి, న్యాయ స్థానాలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు.

# చినుకు పడిందంటే పశువుల ఆసుపత్రి సముద్రంగా ఉంటున్నా పట్టించు కోరా?

## సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్ ఆరోపణ




కలసపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కలసపాడులో పశువుల ఆసుపత్రి నందు చినుకు పడితే సముద్రమును తలపించినట్టు ఉంటుంది. ప్రతినిత్యము ప్రజలకు అందుబాటులో ఉన్న టువంటి పశువుల ఆసుపత్రిలో పసువుల డాక్టర్ వారి సిబ్బంది వర్షం పడితే మోకాళ్ళ లోతునీళ్లలో దిగి... పశువులకు వైద్యం అందించవలసి వస్తుంది అధికారులు ఎవరే గాని ఈ విషయాన్ని పట్టించుకోవడం లేద ని సిపిఐ కలస పాడు మండల కార్యదర్శి. గుడిమే సునీల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతినిత్యం అధికారులు సిబ్బంది వస్తున్నప్పటికీ అక్కడి పరిస్థితులను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లే వారు కూడా లేక పోవడంతో సామాన్య రైతులు పశువుల కాపరులు మేకలు గొర్రెల కాపరులు అనేక ఇబ్బందులకు పోతున్నప్పటికీ ఏ ఒక్కరు పట్టించుకున్న పా పాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధి కారులు ప్రభుత్వ వెంటనే సందర్శించి మండలంలోని రైతుల బాధలు కష్టాలను తీర్చాలని సిపిఐ మండల కార్యదర్శ గుడిమే సునీల్ కోరారు.

# టిటిడి ఆధ్వర్యంలో నేడు లక్ష కుంకుమార్చన కార్యక్రమం

రాజంపేట, మేజర్ న్యూస్ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మా ప్రచార పరిషత్తు అన్నమయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాజంపేట పట్టణం మన్నూరులోగల శ్రీ శ్రీ శ్రీ ఉదయగిరి ఎల్లమ్మ తల్లి దేవస్థానములో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి లక్ష కుంకుమార్చన కార్యక్రమం జరగనుంది. అనంతరం భక్త బృందాలచే లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం ఉంటుంది. కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ఆలయ కమిటీ గతంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన శేష వస్త్రాలను పంపిణీ చేయనున్నారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో మహిళలు హాజరై జయప్రదం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షులు నక్కా సాయి ప్రసాద్, కార్య దర్శి పోతుల సుధాకర్, టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్తు జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ గోపి బాబు, ధర్మచార్యులు గంగనపల్లి వెంకటరమణ కోరారు.

# పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి తీరని లోటు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : ప్రముఖ పారిశ్రామిక దిగ్గజం, పద్మ విభూషణ్ రతన్ టాటా మృతికి ప్రముఖ నాయకులు ఘననివాళులర్పించారు. గురువారం స్థానిక శ్రీకృష్ణకళ్యాణ మండపం మినర్వ కాపీ షాప్ వద్ద రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. మానవీయ కోణంలో సమాజ హితం కోసం అన్నివర్గాలకు అపన్న హస్తం అందించిన వ్యక్తి టాటా అని గుర్తు చేశారు. ఆయన ఆశయాలని ముందుకు తీసుకెళ్లాడానికి యువత ముందుండాలని పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం టాటా సేవలను గుర్తించి పద్మ భూషణ్,పద్మ విభూషణ్ పురస్కారాలతో సన్మానించిందన్నారు. తన సంపాదనలో 60 శాతానికిపైగా దానధర్మాలకే కేటాయించిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్పురి శశిధర్ నాయుడు,సీడ్స్ మల్లికార్జున నాయుడు,పొత్తూరి శ్రీకాంత్,యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుర్లు ఆనంద్ యాదవ్, మోహన్ రెడ్డి,శేషా చలపతి నాయుడు, ఈ.ఆర్ నాయుడు,బండి బాలాజీ,నారాయణ స్వామి,మినర్వ ఎనుగొండ మధుసూదన్ నాయుడు,జోళపాళ్యం దేవేంద్ర,తరగు శివారెడ్డి,హరితో పాటు పలువురు పాల్గొన్నారు

# జాతీయ అంధత్వ, దృష్టి లోపం నివారణ కార్యక్రమం




రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు మండలంలో 25 వ ప్రపంచ ద్రుష్టి దినోత్సవం సందర్భంగా రైల్వే కోడూరు టిడిపి పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం నిర్వ హించడం జరిగింది యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా మనమందరం బాధ్యత వహించి కలిసి కట్టుగా కలిసి దృష్టి లోపాలపై ప్రజలు అందరికి అవగాహనా కల్పిస్తూ ముందు జాగ్రత్తగా గుర్తించి సకాలంలో కంటి వైద్యులుని సంప్రదించి సరి అయిన సమయంలో చికిత్స తీసుకుంటే వాటి నుండి మనము మన ఆరోగ్యంని కాపాడుకోగలము అని తెలియజేసారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ అధికారి పోలిచర్ల ఓబులేసు, స్థానికనాయకులు, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

# కోర్టులో గంగమ్మకు బంగారు కిరీటం బహుమానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని కోర్టులో గంగమ్మ ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవ వేడుకలు కన్నులపండుగలా జరుగుతున్నాయి. గురువారం ఆలయ కమిటీ అధ్యక్షులు మార్పురి చిన్నరెడ్డెప్ప, ఉపాధ్యక్షులు పెరవలి వేణుగోపాల్ నాయుడు,కార్యదర్శి ప్రభాకర్ నాయుడు (చిన్ని)ల సంముక్త ఆధ్వర్యంలో సభ్యులతో కలసి అమ్మవారి ఆలయంలో బంగారు కిరీటాన్ని ప్రదర్శించడం జరిగింది. నవరాత్రి వేడుకల్లో భాగంగా విజయ దశమి రోజు శనివారం అమ్మవారు బంగారు కిరీటదారణలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. అమ్మవారిని పుర ప్రజలు, భక్తులు పెద్దఎత్తున హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపాకటాక్షానికి పాత్రులు కావాలని కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మార్పురి వేణు, చిన్నరెడ్డెప్ప మాట్లాడుతూ గురువారం మహిషాసురమర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిస్తారన్నారు. శుక్రవారం పుష్పాలంకరణ, శనివారం గాజుల అలంకారణలో భక్తులకు దర్శనమిస్తామని చెప్పారు. అదేవిధంగా విజయదశమి రోజున పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముత్తైదువులకు వాయినాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్య క్రమంలో ఆలయ కమిటీ కోశాధికారి ఆర్.రంగస్వామినాయుడు, జోళ పాళ్యం కరుణాకర్ నాయుడు, జోళపాళ్యం భవానిప్రసాద్, జోళపాళ్యం దేవేంద్ర, సభ్యులు బి.శ్రీనివాసులు నాయుడు, యం.మహేష్, దేవేంద్ర (చిన్ని)లు, ఆలయ అర్చకులు సుస్మిత్ స్వామి పాల్గొన్నారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**- డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శివశంకర్**



బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శివశంకర్ స్పష్టం చేశారు. మండలంలో ఎరువుల వ్యాపారస్తులు యూరియాను అధిక ధరలకు విక్రయిస్తూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని తెలయడంతో గురువారం మదనపల్లి డివిజన్ సహాయ సంచాలకులు శివశంకర్ మరియు వ్యవసాయ అధికారి జె.చంద్రశేఖర్,గట్టు గ్రామంలోని మంజునాథ ఫర్టిలైజర్స్ మరియు శ్రీవినాయక ఫర్టిలైజర్స్ నందు తనిఖీలు నిర్వహించగా మంజనాథ ఫర్టిలైజర్స్ వారు సరిగ్గా స్టాక్ రిజిష్టర్ నిర్వహించకపోవడం,బిల్లులను రైతులకు ఇవ్వకపోవడం,స్టాకు వివరాలు చూపకపోవడం వలన ఇతని లైసెన్సును 15 రోజుల వరకు సస్పెండ్ చేయడమైందన్నారు. అలాగే యూరియా కొరతను అదిగమించుట కొరకు అన్ని రైతుసేవా కేంద్రాలలో యూరియా పంపిణి చేస్తున్నామన్నారు. రాబోవు రెండు,మూడు రోజులా అన్ని రైతు సేవ కేంద్రాలకు యూరియా వస్తుందన్నారు. అలాగే మడలంలోని ప్రైవేట్ ఎరువూ వ్యాపారులు ఎవరైన యూరియా కృత్తిమ కొరత సృష్టించినా,అధిక ధరలకు అమ్మినా మరియు యూరియాతో ఇతర ఎరువులు ఖచ్చితంగా కొనాలనే నిబంధన పెట్టినా వారిపైన కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అవరోధాలను అధిగమించి విద్యార్థులు లక్ష్యాలను చేరుకోవాలి

**- మిట్స్ కళాశాల మోటివేటర్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రదీప్ కుమార్**



కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) విభాగము వారు గురువారం పేరెంట్స్ మీట్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కళాశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ప్రదీప్ కుమార్, మోటివేటర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఎడ్యుకేషనుపై ఆసక్తితో చదవాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలపై ఉన్న మమకారంతో పాటు వారిని సరైన బాటలో నడిచేలా చూసుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసై ఎంతోమంది వారి జీవితాలను నాశనం చేసుకుంటునారు. ప్రతి ఒక్కరికీ తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలనే తపన ఉంటుంది,కానీ వారిలో కొంత మంది మాత్రమే తాము అనుకున్న లక్ష్యం వైపు నిష్టగా పయనించి చివరకు విజయం సాధిస్తారన్నారు. కొందరైతే దీనికి కారణం లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలకు భయపడి కనీసం చేయాల్సిన పని కూడా చేయరని, లక్ష్యం గురించి ఆలోచించేవారు అవరోధాల దాటుకుంటూ, లక్ష్య సాధనకు అనువైన మార్గం గురించి శోధించాలని, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విజయం వైపు సాగాలన్నారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైన లొంగి పోకూడదు,కుంగిపోకూదని, ఆత్మవిశ్వాసంతో అవరోధాలపై ఆధిపత్యం సాధించగలిగితే విజయం తథ్యమన్నారు. మీ చదువులకు మీ తల్లిదండ్రులు ఎంత కష్టపడుతున్నారో మీరు దృష్టిలో ఉంచుకొని విజయం వైపే వెళ్లాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ కళాశాలలో చదివే తమ విద్యార్థులు కళాశాలకు క్రమంగా హాజరు అవుతున్నారా,పరీక్షలో వారి పనితీరు ఎలావుందనే విషయాన్నీ కనీసం నెలకు ఒకసారి అయిన కళాశాలకు వచ్చి తెలుసుకోవాలన్నారు. కళాశాల నందు విద్యార్థులకు కావలసిన సదుపాయాలన్ని ఉన్నాయని, విద్యార్థులు సకాలంలో వాటిని ఉపయోగించు కోవాలన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ చొక్కనాథమ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణకు కృషి చేయాలి

**ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ**



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ప్రస్తుత సమాజంలో బాలికలు విద్యతోపాటు ఆత్మరక్షణకు మెళుకువలు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ పేర్కొన్నారు. అక్టోబర్ 11 జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె బాలికలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం లలితమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో బాలికలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయన్నారు. బాలికలే దేశానికి అమూల్యమైన సంపద అన్నారు. బాలికలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. విపత్కర పరిస్థితుల్లో బాలికలు మనోధైర్యంతో ముందుకు సాగి తమన్న తాము రక్షించుకోవాలని సూచించారు. బాలికల సంరక్షణ కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టాయని, వాటిని మరింత కఠినతరం చేయాలని ఆమె కోరారు. ఇకపోతే ఫోర్డ్ సంస్థ ద్వారా బాలికలు హక్కులు, వారికి ఉన్న చట్టాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడానికి సమిష్టి కృషి అవసరమన్నారు.

# మహా గౌరీ అలంకారంలో దర్శనమిచ్చిన ఎల్లమ్మ తల్లి



రాజంపేట, మేజర్ న్యూస్ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజైన గురువారం రాజంపేట పట్టణ పరిధిలోని మన్నూరు లోగల శ్రీ శ్రీ శ్రీ ఉదయగిరి ఎల్లమ్మ తల్లి మహా గౌరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కొర్రపాటి రవి మోహన్ స్వామి, కొర్రపాటి నవీన్ కుమార్ స్వాములు అమ్మవారికి అభిషేకం, అలంకరణ, అర్చనలు గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# మహిషాశురమర్ధినిగా దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం మహిషాశురమర్ధినిగా భక్తులకు దర్శనమిచ్చారు.ప్రతి ఏటా అనవాయితీగా జరిగే దసరా వేడుకలు ఈ ఏడాది కూడ భక్తిశ్రద్దల నడుమ కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా ఎనిమిదవ రోజైన గురువారం మహిషాశురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాలలో భాగంగా రోజు సుప్రభాతం,అభిషేకము, కలశస్థాపన, నవగ్రహారాధన,దుర్గా సప్తశతి పారాయణం,మహా మంగళహారతి తీర్థప్రసాద వినియోగం,అలాగే ప్రతిరోజు సాయంత్రం విశేష అలంకారంతో ప్రాకారోత్సవం కొనసాగాయి.అమ్మవారిని దర్శించుకొవడం కోసం పెద్దఎత్తున భక్తులు చేరుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించి శరన్నవరాత్రి కృపాకటాక్షానికి పాత్రలయ్యారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఓం ప్రకాష్ మాట్లాడుతూ ఆర్య వైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా వేడుకలు శోభాయమానంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సామూహిక దుర్గాహెూమాన్ని దుర్గాష్టమి సందర్భంగా వైదిక్ ధర్మ సంస్థాన్ సౌజన్యంతో సాధ్వి అమృతభారతి సాన్నిహిత్యంలో మదనపల్లి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక దుర్గాహెూమం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందిస్తూ అమ్మవారి దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కులబాంధవులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ మహిషాసుర మర్దిని అలంకార రూపినిగా శ్రీ వాసవాంబ



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన ఒంటి మిట్ట మెయిన్ బజార్లో ఉన్న అమ్మవారి శాలలో గురువారం ఉదయం మండల పురోహితులు, కోదండ రామాలయ ఆస్థాన పురోహితులు, అమ్మవారి శాల అర్చకులు అయిన ఏలేశ్వరం .గురుస్వామి శర్మ ఆధ్వర్యంలో అదనపు అర్చకులు రామావజ్జుల శ్రీకాంత్ శర్మ, ఏలేశ్వరం. బాల గురునాథ శర్మ, ఏలేశ్వరం. గురు దీక్షిత్ శర్మ శ్రీ వాసవి కన్యకా పరమే శ్వరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రౌద్రాలంకారంలో ఉన్న వాసవి మాతను కనులారా వీక్షించి మంత్రముగ్ధులయ్యారు. ముందుగా ఆలయ సభ్యులు దున్నపోతు పరోక్ష ప్రతిబింబం బలి ఇచ్చేందుకు దున్నపోతును సిద్ధం చేసి గ్రామోత్సవం నిర్వహించి పూజా కార్యక్రమాలు నిర్వహించి బలి ఇవ్వడం జరిగింది. ఆలయమంతా అమ్మవారి మూల మంత్రంతో ప్రతిధ్వనించింది.

# శ్రీ నిత్య పూజ స్వామి కార్తీక మాసం తలనీలాల వేలం పాట

సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం వంతాటి పల్లి గ్రామం లంకమల అడవుల్లో వెలసిన నిత్య పూజ స్వామి దేవస్థానం సంబంధించిన 2024 సంవత్సరం కార్తీక మాసంలో భక్తాదులచ్చే సమర్పించే తలనీలాలు వేలం పాట ఈ నెల 15వ తేదీ మంగళ వారం ఉదయం 10:00 గంటలకు సిద్ధవటం శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని కార్యనిర్వాహణాధికారి మోహన్ రెడ్డి తెలియజేశారు.ఈ వేలం పాటలో పాల్గొనదలచినవారు లక్ష రూపాయలు, డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు, పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు పూర్తి మొత్తం చెల్లించి అచ్చు (డిపాజిట్ తో కలిపి) రశీదు పొందాలన్నారు. మిగిలిన షరతులు వేలం పాట సమయంలో తెలియజేస్తాము అని తెలిపారు.

# ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే వ్యక్తి ఎమ్మెల్యే షాజహాన్ బాషా

**- రాధాకృష్ణ సిల్క్స్ అధినేత ఉప్పు రామచంద్ర**



మదనపల్లె టౌన్, మేజర్ న్యూస్ : ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే వ్యక్తి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అని రాధాకృష్ణ సిల్క్స్ అధినేత ఉప్పు రామచంద్ర పేర్కొన్నారు.గురువారం నీరుగుట్టు వారిపల్లిలోని ఉప్పు రామచంద్ర నివాసానికి ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా వెళ్లారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేకి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఉప్పు రామచంద్ర మాట్లాడుతూ నిరంతరం ప్రజల మంచి కోసం అలుపెరుగని కృషి చేస్తున్న ఎమ్మెల్యే జహాకి ధన్యవాదాలు తెలిపారు. అటువంటి నాయ కుడు ఎమ్మెల్యేగా ఉండడం నియోజకవర్గం ప్రజల అదృష్టమన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పు రామచంద్ర తొగట వీర క్షత్రి యుల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని కొనియాడారు. గతంలో చౌడే శ్వరి ఆలయ కమిటీ చైర్మనుగా సమర్ధవంతంగా పనిచేసి ఆలయ అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారన్నారు.నీరుగట్టువారిపల్లెతో తనది విడదీయరాని అనుబంధమని గుర్తు చేశారు. కార్యక్రమంలో రామిశెట్టి నీల కంఠ, రామిశెట్టి కృష్ణ (కమలామద్రి), నవీన్ చౌదరి, బొమ్మిశెట్టి కృష్ణమూర్తి, గౌతమ్ హైస్కూల్ లక్ష్మీనారాయణ,ఉప్పు రామచంద్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వీర చౌడేశ్వరిదేవిని దర్శించుకున్న ఎమ్మెల్యే



రాజంపేట, మేజర్ న్యూస్ పట్టణంలోని దేవీ నవరాత్రుల సందర్భంగా గురువారం రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేటలో శ్రీ వీర చౌడేశ్వరిదేవిని దర్శించుకున్నారు. తొగట వీర క్షత్రియ సాంఘిక సేవా సంఘం వారి ఆహ్వానం మేరకు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. గుడి కమిటీ సభ్యులు వారికి ఆహ్వానం పలికారు. దర్శనం అంతరం సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసుల రెడ్డి, ఏఐటిఎస్ యల్లారెడ్డి పాల్గొన్నారు.



# విద్యార్థులకు వృత్తిపరమైన అనగాహన కార్యక్రమం




కలికిరి,మేజర్ న్యూస్ : మండలంలోని ప్రభుత్వ పాఠశాల కలికిరి విద్యార్థులకు ఒకేషనల్ ఇంటర్న్షిష్ నిర్వహించారు. గురువారం పీఎం శ్రీ స్కూత్సలో నిర్వహిస్తున్న ఒకేషనల్ కోర్సుల్లో పని అమభవంలో భాగంగా పాఠశాలలోని 10వ తరగతి విద్యాస్థలకు టైమ్స్ సెంటర్ ఫర్ అర్నింగ్ అమిటెడ్ కంపెనీ తరపున ఒకేషనల్ కీ ఆర్డినేటర్ పైడి కార్మికే, బారుశ్రీను, సునీత కలికిరిలోని సనా సూపర్మార్కెట్ నందు షాపును విద్యార్ధిలోనే సందర్శింప చేసి రిటైల్ రంగానికి సంబంధించిన విషయాలని షాప్ యజమాని అమరనాథ్ రెడ్డి నుండి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో విద్యా ర్థులు పాల్గొన్నారు. ఇంటర్న్షిప్ నిర్వాహించడంతో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

### మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్ నాయక్



రాజుపాళెం, మేజర్‌న్యూస్: గ్రామాల్లోని ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా లేబర్ అధికారి బి.శ్రీకాంత్ నాయక్ గ్రామస్థాయి సిబ్బందికి సూచించారు.గురువారం ఉదయం మండల కేంద్రమైన రాజుపాళెంగ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామోదయ కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు కాలనీలో ఉన్న అంగన్ వాడికేంద్రాన్ని పరిశీలించారు ప్రభుత్వం ద్వారా పిల్లలకు అందించే బాలామృతం, పౌష్టికాహారాల వివరాలను అడిగారు బలహీనంగా, రక్తహీనత ఉన్న పిల్లలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అంగన్ వాడి కేంద్రం సిబ్బందికి సూచించారు చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించారు వీధులలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని గ్రీన్ అంబాసిడర్లకు తెలిపారు. వీధిలైట్లు ను పరిశీలించారు ఎస్సీ కాలనీ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏవైనా ప్రజల సమస్యలు ఉంటే పరిష్కరించాలని అధికారులకు తెలిపారుఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటేశ్వర్లుఇ.ఓ.పి.ఆర్.డి షాకిర్ అలీ ఖాన్ వైద్య సిబ్బంది రెవిన్యూ గ్రామపంచాయతికార్యదర్శి ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుద్ధంపై శ్రద్ధ పెట్టండి

### ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి



కమలాపురం, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు గురువారం గ్రామాభ్యుదం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యేతో కలిసి మండల ప్రత్యేకధికారి వెంకట సుబ్బారెడ్డి దేవరాజుపల్లి గ్రామము ఎస్సీ కాలనీలో పర్యటించారు ఈ సందర్భంగా ఆ గ్రామంలో మౌలిక సదుపాయల గురించి వారి జీవన విధానం గ్రామంలో వారికి అన్ని సదుపాయాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అందుకు అవసరమైన నిధులను కూడా ఇస్తుందన్నారు ప్రతి గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం త్రాగునీరు సిసి రోడ్లు వీధిలైట్లు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు ఏ గ్రామ పంచాయతీలో గాని ఒక్క అభివృద్ధి పని చేయలేదని గ్రామపంచాయతీలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే సందాగా తయారైంది అన్నారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందని గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు కూడా కేటాయించింది అన్నారు అధికారుల సహాయంతో స్థానిక నాయకులు అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు ఈ పంచాయతీకి ఏ అవసరం వచ్చినా నాకు విన్నవించిన వెంటనే ఆ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు గత ప్రభుత్వం సర్పంచ్ వ్యవస్థనే నిర్వీర్యం చేసిందని పంచాయతీకి వచ్చిన నిధులను కూడా దోచుకుందని ఎద్దేవ చేశారు గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మహాత్మా గాంధీ చెప్పిన సూత్రాన్ని చంద్రబాబు నాయుడు పాటిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రతి గురువారం ఒక పంచాయతీలో ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు అనంతరం అదే గ్రామంలో సంపద సృష్టి కేంద్రాన్ని తనిఖీ చేశారు మరియు సాంటినేషన్ పై విజిట్ చేయడం జరిగినది మరియు అంగన్వాడి సెంటర్ ను సందర్శించడం జరిగినది. ఈ ప్రోగ్రాము లో ఈవోపీఆర్డి కేజియా హౌసింగ్ ఏఈ ప్రతాపరెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వై వెంకటసబ్బమ్మ పంచాయతీ సెక్రెటరీ గంగాధర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రామాపురం కొత్తకోట గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్



కలసపాడు, మేజర్‌న్యూస్: కడప జిల్లా కలసపాడు మండలం లోని కొత్తకోట ఎగువ రామాపురం గ్రామంలో కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఏపీలో పల్లె పండుగ పేరిట గ్రామ పంచాయతీల్లో ఈ నెల 14-20వ తేదీ వరకు ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం కలస పాడు మండలం లోని కలెక్టర్ రామాపురం కొత్తకోట పరిదిలోని లోని ప్రతి ఇంటికి వెళ్లి సమస్యల గురించి అడిగి తెలుసువడంజరిగింది .పంచాయతి కి సంబంధించిన ఈ పనులను జనవరి నెలాఖరులోగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. ఉపాధి హామీ పథకం నిబంధనలకు అనుగుణంగా పని చేయాలని, జియో ట్యాగింగ్ సహా అన్ని వివరాలను పీఆర్ వన్ యాప్‌లో నమోదు చేయాలని పేర్కొంది. సోషల్ ఆడిట్ తర్వాత బిల్లులు చెల్లిస్తామని వెల్లడించారు. కలెక్టర్ తో పాటు జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి సిడిపిఓ మండల స్పెషల్ ఆఫీసర్ తాసిల్దార్ మధురవాణి ఈవోపీఆర్డి మురారి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాము మండల విద్యాశాఖ మస్తాన్వలి మండల అన్ని శాఖల అధికారులు, , విద్యుత్ ఏఈ ,. రమేష్ బాబు. జాతీయ గ్రామీణ ఉపాధి. హామీ ఏపీవో శివ శంకర్ రెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ కొండయ్య సర్పంచ్ వెంకటయ్య ఫీల్డ్ అసిస్టెంట్ కాశన్న సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతలో గ్రామస్తుల భాగస్వామ్యం అత్యంత ముఖ్యం

### పర్యావరణ పచ్చదనం గ్రామాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి - జాయింట్ కలెక్టర్ అదితి సింగ్



వల్లూరు, మేజర్‌న్యూస్ : గ్రామాలలో ప్రతి వీధి పరిశుభ్రం కలిగి ఉండాలి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశాల మేరకు గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా గురువారం వల్లూరు మండలంలోని వల్లూరు గ్రామపంచాయతీలో మండల అధికారులతో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించిన జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, పంచాయతీ కార్యాలయం, అంగన్వాడి స్కూళ్లను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, పాడు బడిపోయిన గ్రామంలోని పార్కును పరిశీలించరు, ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో యాక్టివిటీస్ పరిశీలించి పిల్లలతో ఇంట్రాక్ట్ అయ్యి జాయింట్ కలెక్టర్ మాట్లాడారు, అంగన్వాడి సెంటర్ కు సంబంధించిన అన్ని వస్తువులు ఉన్నాయా లేదా అని పరిశీలించారు, పిల్లలకు, గర్భవతులకు పౌష్టికాహారం అందాలని సూచించారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశీలించి ఆరోగ్య కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉన్నాయ అని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు, గ్రామంలో వీధి రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి సరఫరా, విద్యుత్, హౌసింగ్ లకు అలాగే ఎస్ డబ్ల్యూ పీసీలకు సంబంధించిన సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు, తక్షణమే పరిష్కారమయ్యే సమస్యలను అధికారులను ఆదేశించి పరిష్కరించాలని తెలిపారు, గ్రామాలలో ఎటువంటి సమస్య ఉండకూడదు మళ్లీ గ్రామ పర్యటనకు వచ్చేలోగా అన్ని సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, ఈ కార్యక్రమంలో వల్లూరు మండల టీడీపీ అధ్యక్షుడు లేబాక నాగేశ్వర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ మురళీకృష్ణ, ఎంపీడీఓ రఘురాం, తహసిల్దారు శ్రీవాణి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, ఇంచార్జ్ హౌసింగ్ ఏఈ మినీల్, డాక్టర్ ఫణింద్ర, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, విఆర్వో కాజా, మెడికల్ ఆఫీసర్ , ఐ.సి.డి.యస్. సూపర్వైసర్ రాసమ్మ,మురళీకృష్ణ, ఎ.పి.ఓ సుధారాణి, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముద్దనూరులో గ్రామోదయం కార్యక్రమం

### మండల స్పెషల్ ఆఫీసర్ చాముండేశ్వరి



ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరులో గురువారం గ్రామోదయం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముద్దనూరు మండల స్పెషల్ ఆఫీసర్ చాముండేశ్వరి ఇక్కడికి విచ్చేసి పట్టణంలోని వీధులను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామోదయం నగరోదయం కార్యక్రమం ద్వారా సమస్యలను అడిగి, తెలుసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి, ఎమ్మార్వో వరద కిషోర్,ఈవో పి ఆర్ డి వీం భద్రుడు ,అన్ని శాఖలకు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్లు, ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నట్లు, ముద్దనూరు ఎంపీడీవో ముకుందా రెడ్డి వివరించారు.

# రోడ్డు ప్రమాదం ద్వారా మృతికి కారణమైన వ్యక్తికి మూడు సంవత్సరాలు,జైలు శిక్ష



వేముల మేజర్ న్యూస్:వైయస్సార్ కడప జిల్లా వేముల మండలం,వేల్పుల గ్రామానికి చెందిన వల్లూరు చంద్రకేశవ అతని తండ్రి పెద్ద కేశవులు మరియు అదే గ్రామానికి చెందిన దర్బార్ రెడ్డి ఇతరులతో కలిసి కూలి పనుల నిమిత్తం 15.11.2017 వ తేదీన పశువులకు వరిగడ్డి కోసము ట్రాక్టర్ లో అద్దాల మరి గ్రామానికి బయలుదేరి తిరిగి వేల్పుల గ్రామానికి వస్తు మార్గమధ్యంలో చాగలేరు క్రాస్ రోడ్డు వచ్చుసరికి వేంపల్లి వేంపల్లి వైపు నుండి పులివెందుల వైపుకు తమిళనాడుకు చెందిన లారీ ని డ్రైవర్ ముని స్వామి సెంథిల్ నడుపుతూ సదరు ట్రాక్టర్ వెనకాల వస్తూ ట్రాక్టర్ ను ఓవర్టేక్ చేసి అతివేగంగా అజాగ్రత్తగా సదరు ట్రాక్టర్ నీ గుద్దగా ఆ ట్రాక్టర్ లో ఉండిన వల్లూరు చంద్రకేశవ ట్రాక్టర్ లో నుంచి రోడ్డు మీద పడి తలకు రక్త గాయాలై అక్కడికక్కడే మరణించగా , అదే ట్రాక్టరు లో ఉండిన దర్బార్ రెడ్డి అనే వ్యక్తికి ఎడమ చేయి విరగగా ఆ కేసును అప్పటి వేముల ఎస్సై మధుసూదన్ రెడ్డి Cr.no.134/2017 U/sec 338,304- A IPC & 134 (A) ,(B) R/w 187 IPC కేసు నమోదుచేసి దర్యాప్తు పూర్తి చేసి పులివెందుల కోర్టు యందు చార్జి షీట్ నమోదు చేసినారు. ప్రస్తుత వేముల ఎస్సై పి.ప్రవీణ్ కుమార్ గారు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ రఘునాథ్ ఈ కేసులోని సాక్షులను సకాలంలో కోర్టు ఎదుట హాజరు పరచగా జి.మధుసూదనాచారి అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గారు వాదోపవాదనలు చేసి ఈరోజు అనగా 10.10.2024 వ తేదీన పులివెందుల జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారు ఈ కేసులో సదరు ప్రమాదానికి కారణమైన తమిళనాడు రాష్ట్రానికి చెందిన మునిస్వామి సెంథిల్,వయస్సు 45 సంవత్సరాలు, మునిస్వామి, చిన్న మన్నురు గ్రామం %డ% మండలం,తేని జిల్లా కు సదరు నేరమునకు సంబంధించి మూడు సంవత్సరాలు జైలు శిక్ష ,6000 రూపాయలు జరిమానా విధించినారు.

# డీఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి

### మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల డిఎస్పి మురళి నాయక్‌ను గురువారం ఉదయం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముందుగా డి.ఎస్.పికి శాలువాను కప్పి డిఎస్పిని సత్కరించారు. అనంతరం పులివెందుల నియోజకవర్గంలోని సమస్యలను గురించి వారు చర్చించారు. ప్రజా సమస్యలు ఏవైనా డిఎస్పి దృష్టికి తీసుకువస్తామని వాటిని పరిష్కరించాలని ధ్రువకుమార్ రెడ్డి డిఎస్పిని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సంబంధించిన సమస్యలు ఏమున్నా కూడా ఆయన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి తగిన న్యాయం చేయాలని డీఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, వంశీ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న దసరా వేడుకలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం శ్రీ వెంకటరమణ ఆలయంలో దసరా వేడుకలు గురువారం 8వ రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగాస్వామి వారు బల రామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాటిలో భాగంగా స్వామి వారికి శ్రీ సాకం లక్ష్మీ నారాయణ రెడ్డి రాధమని, భారతి ఎలక్ట్రానిక్ సాకం కమలనాద రెడ్డి, చిన్న సుజాత దంపతులు, రాచమల్లు సుబ్బారెడ్డి నైజాం కుటుంబ సభ్యులు శ్రీ వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. పూజా కార్యక్రమాలను అర్చకులు డి.హరి ప్రసాద్‌శర్మ, పీ.హరిప్రసాద్ శర్మలు ఉభయ దారులను పూర్ణకుమబంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చసిన తీర్ధ ప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రతన్ టాటా మృతి బాధాకరం

### జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



కడపఏడురోడ్లు,మేజర్‌న్యూస్: పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతి బాధాకరమని ఇది కార్మిక వర్గానికి తీరని లోటని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా. దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు టాటా ఆత్మకు శాంతి చేకూ రాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని చెప్పారు భారత పారిశ్రామికరంగా నికి దీప శిఖరం లాంటి సంస్థల్లో ఒకటే టాటా గ్రూప్ అని ఈ పారిశ్రామిక సంస్థను రూ.10 వేల కోట్ల స్థాయి నుంచి రూ.లక్షల కోట్ల స్థాయికి చేర్చిన రతన్ టాటా దేశ పారిశ్రామిక వాణిజ్యరంగ పురోగతిలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు ఆయన యువతలో ప్రతిభను ఎంతో ప్రోత్సహించారని తెలిపారు. కోవిడ్ విపత్కర సమయంలో రూ.1500 కోట్లు విరాళం ప్రకటించి తనలోని దానగుణాన్ని చాటుకున్నారని చెప్పారు.

# అసైన్మెంట్ పట్టాదారులకు భూములు చూపాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ డిమాండ్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారి మఠం మండల పరిధిలోని అసైన్మెంట్ లబ్ధిదారులకు భూములను సర్వే చేసి చూపాలని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ దామోదర్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. శివ కుమార్ మాట్లాడుతూ 17 సంవత్సరాల క్రితం భూ పంపిణీలో భాగంగా అప్పటి ప్రభుత్వం అధికారులు అసైన్మెంట్ కమిటీ ద్వారా పంపినిచేసిన పట్టాలకు ఇంతవరకు సర్వేచేసి భూములు చుపలేదని వారు తెలిపారు. అసైన్మెంట్ లబ్ధిదారులకు దక్కాల్సిన భూములు మండలంలోని నరసన్నపల్లె, సోమిరెడ్డిపల్లె, రేకలకుంట, పలుగురాళ్లపల్లె, నేలటూరు, ముడుమాల, పాపిరెడ్డిపల్లె తదితర ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఆక్రమణకు గురయ్యాయని భూములు ఆక్రమించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సోమిరెడ్డి పల్లె రెవెన్యూ పొలం 1397 సర్వేనెంబర్ నందు నరసన్న పల్లె, బ్రహ్మంగారిమఠం చెందిన ఎస్సీ, బిసి, ఓసిలకు చెందిన భూమిలేని పేదలకు పట్టాల మంజూరు చేశారని ఇంతవరకు వారికి పాస్ పుస్తకాలను మంజూరు చేసి ఆన్లైన్ చేయలేదని భూములకు హద్దులు చూపలేదని తద్వారా పేదల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని వెంటనే అధికారులు చర్యలు తీసుకొని నిజమైన అసైన్మెంట్ కమిటీ లబ్ధిదారులకు భూములు చూపాలని, మిగులు భూములు ఆ ప్రాంతంలోని దళితులకు బీసీలకు పంపిణీ చేయాలని వారు కోరారు. బోగస్ పట్టాలు పాస్ పుస్తకాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ భూ సమస్యల పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి 17 సంవత్సరాలుగా పరిష్కారం కానీ అసైన్మెంట్ లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు ఎమ్మెల్యే మీద అనేక ఆశలు పెట్టుకున్నారని ప్రస్తుత సమయంలో తమ భూములు తమకు దక్కుతాయన్న ఆశతో ఉన్నారని ఎమ్మెల్యే మండలంలోని ప్రధానమైన ఈ సమస్య పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి పేదలకు న్యాయం చేయాలని వారు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్, ఎర్రవల్లి అజయ్ కుమార్, కలివెలి రాజశేఖర్, దేవ, సోమిరెడ్డి పల్లె అరవింద్, మురతోటి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు,

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

### సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు



వేంపల్లె, మేజర్‌న్యూస్: రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక ఆర్ఎంఎస్ వీధిలో బోగా పార్వతమ్మ బ్లడ్ సెంటర్ సహకారంతో ఎంజీ గ్రీన్ ట్రెండ్ బ్యూటీ పార్లర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. రక్తదానం చేసిన యువతకు పండ్లు, జ్యూస్, సర్టిఫికెట్లను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రక్తదాన శిబిరాల ద్వారా బ్లడ్ బ్యాంకుల్లో రక్త నిల్వలు ఉండేందుకు అవకాశం ఉంటుందని, రక్తదానంతో ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని చెప్పారు. ఈ రక్తదాన శిబిరంలో యువత పాల్గొని రక్తదాతలుగా నిలవడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ షబ్బీర్ వలి, హెచ్డిఎఫ్సీ బ్యాంక్ మేనేజర్ అంకిరెడ్డి, రక్తదాన శిబిర నిర్వాహకుడు మదార్ బాషా, సమీర్, షఫివుల్లా, సుబ్బారెడ్డి, ప్రసాద్ రెడ్డి, కసిరెడ్డి ఆది తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఒక్కరూ మానసిక ఒత్తిడికి గురికావద్దు

### జిల్లా వైద్యాధికారి నాగరాజు



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: మానసిక ఒత్తిడికి గురి కావద్దని జిల్లా వైద్యాధికారి నాగరాజు పేర్కొన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య వారోత్సవాలు ప్రపంచ మానసిక ఆరోగ్యం పై అవగాహన వారోత్సవాలలో భాగంగా కడప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు మానసిక ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా అక్టోబర్ 10 వ తేదీన అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించబడుతుంది. మానసిక ఒత్తిడి ఆందోళన వలన చిన్న వయసులోనే అధిక రక్తపోటు, మధుమేహం, గుండెపోటు తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని దీనిని యోగా, శారీరక వ్యాయామం, సమయపాలన ద్వారా అధిగమించవచ్చు అని జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తెలియపరిచారు. జిల్లా మానసిక ఆరోగ్య వైద్య నిపుణురాలు డాక్టర్ కవిత ప్రసన్న మాట్లాడుతూ ఉద్యోగస్తులు ఎక్కువగా ఒత్తిడికి గురవుతున్నారని దీనివలన వారు పని చేసే సామర్థ్యం ఉత్పాదకత దెబ్బతింటుందని పరోక్షంగా ఇది దేశ ఆర్థికస్థితిపై ప్రభావం చూపుతోందని, కాబట్టి ఒత్తిడిని, మానసిక రుగ్మతలను తొలిదశలోనే గుర్తించి కౌన్సిలింగ్ మరియు సరైన వైద్యం ద్వారా నయం చేయవచ్చు అని అన్నారు. ఎన్ సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డా. రమేష్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి సంబంధించి జిల్లాలో ఆరుగురు సభ్యులతో కూడిన మెంటల్ హెల్త్ టీం పని చేస్తుందని, ఎటువంటి మానసిక సమస్యల నైన గుర్తించిన లేక మీరే ఆ సమస్యలతో బాధపడుతూ ఉన్న మెంటల్ హెల్త్ టీం ని ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చు అని, ఈ యొక్క మానసిక ఆరోగ్యం కొరకు కేంద్ర ప్రభుత్వం వారు ప్రజలకోసం టెలిమానస్ అనే టోల్ ఫ్రీ నెంబర్ 14416 ద్వారా టెలికౌన్సిలింగ్ సేవలు పొందవచ్చుని, ఈ సదుపాయాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్, డిఎల్ఎటివో డాక్టర్ రవిబాబు, అర్బన్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఉబేదుల్లా, నవీన్, మెంటల్ హెల్త్ టీమ్ సభ్యులు రాధిక, శిల్పా, భాస్కర్, సుమన్ బాబు, పవన్, అర్బన్ హెల్త్ సెంటర్స్ మెడికల్ ఆఫీసర్స్, డిఎంహెచ్ఓ కార్యాలయ సిబ్బంది, సి హెచ్ ఓలు, ఏఎన్ఎం పాల్గొనడం జరిగింది.

# ఆర్థిక సామాజిక స్థితిగతులు తెలుసుకొనేందుకే గ్రామోదయం:ఎంపిడిఓ



చెన్నూరు, మేజర్‌న్యూస్ : ప్రజల ఆర్థిక సామాజిక స్థితిగతులు తెలుసుకోవడమే గ్రామోదయం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని మండల అభివృద్ధి అధికారి కిరణ్ మోహన్ రావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆర్థిక,సామాజిక స్థితిగతులు తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న గ్రామోదయం కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ అధికారులతో కలిసి గురువారం ఉదయం ట్రాన్సక్ట్ వాక్ నిర్వహించారు. రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీ లను గుర్తించి రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికీ అవగహన కల్పించారు.చెన్నూరులోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి ఎదుగుదల మందగించిన,తక్కువ బరువు ఉన్న చిన్నారుల వివరాలు తెలుసుకున్నారు. స్థానిక సచివాలయంలో అధికారులు, సర్పంచ్ తో కలిసి సమావేశం నిర్వహించి కార్యక్రమం గురించి వివరించారు.అనంతరం సంపద నుండి చెత్త తయారీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రం నిర్వహణ ప్రాముఖ్యతను పారిశుధ్య కార్మికులకు తెలిపారు.అలాగే గ్రీన్ అంబాసిడర్లతో సమావేశమై వారితో కాఫీ త్రాగి పారిశుధ్య నిర్వహణను సమర్ధవంతంగా చేపట్టెందుకు చేయాల్సిన పనుల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలోఈఓపిఆర్డి సురేష్ బాబు,ఏపీఓ శైలజ,ఎంఈఓ గంగిరెడ్డి, వైద్యాధికారి చిన్నారెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, ఐసిడిఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు రామ సుబ్బారెడ్డి,శివకుమార్ రెడ్డి,వైద్య సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# హైవేలో ఆక్రమణలు తొలగించి రోడ్డు విస్తరణ చేపట్టండి

**- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా**



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లె పట్టణం,నీరుగట్టువారిపల్లి రాధాకృష్ణ సిల్క్ హౌస్ సమీపంలో నేషనల్ హైవేలో అక్రమణలను తొలగించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాష తహశీల్దారు ఖాజాబీ ఇతర అధికారులను ఆదేశించారు.గురువారం అధికారులతో కలిసి నేషనల్ హైవే రోడ్డు పనులను పరిశీలించారు.వెంటనే రోడ్డు వెడల్పు చేసేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు మలుపు వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాలు అరికట్టేందుకు ఆర్ అండ్ బి ట్రాన్స్ కో, రెవెన్యూ అధికారులు సమన్వయం చేసుకుని, సర్వే చేపట్టి రోడ్డుపై ఆక్రమలను తొలగించి రోడ్డు వెడల్పు కార్య క్రమాలు వెంటనే చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఖాజాబీ,ఏపీ ట్రాన్స్ కో ఈఈ గంగాధర్,నేషనల్ హైవే ఏఈ, సర్వేయర్ చిన్న రెడ్డమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు గంగారపు రామ్మూర్తినాయుడు, రామిశెట్టి కృష్ణ (కమాలమర్రి), రామిశెట్టి నీలకంఠ, ఉప్పు రామచంద్ర, బొమ్మిశెట్టి కృష్ణమూర్తి, నక్కలదిన్నె శీనా నాయక్ పాల్గొన్నారు.

## గ్యాస్ స్కూటీని లాంచ్ చేసిన లక్ష్మి ప్రసాద్ రెడ్డి




రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ రాయచోటి పట్టణంలో చిత్తూరు రోడ్డులో ఉన్న బజాజ్ షోరూంలో నూతన మోడల్ గ్యాస్ స్కూటీని మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరులు లక్ష్మి ప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోజు రోజుకూ పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని వాహన కంపెనీలు గ్యాస్, ఎలక్ట్రిక్ వాహనాలను మార్కెట్లోకి విడుదల చేయడం మంచి పరిణామమని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరు గ్యాస్ ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకే మొగ్గు చూపుతున్నారని అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా బజాజ్ కంపెనీ వారు సిఎన్జి మోటార్ సైకిల్ ను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం బజాజ్ షోరూం సిబ్బంది, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి రతన్ టాటా

**చైతన్య సంస్థ జనరల్ సెక్రటరీ ఎ.కవితా రాణి**




మదనపల్లె, మేజర్ న్యూస్ : ప్రముఖ టాటా సంస్థల వ్యవస్థాపకులు పద్మ విభూషణ్ రతన్ టాటా దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి అని,అనారోగ్య కారణంతో మృతి చెందడం తీరని లోటు అని చైతన్య సర్వీస్ సొసైటీ జనరల్ సెక్రటరీ ఎ.కవిత రాణి పేర్కొన్నారు. గురువారం ఆమె మాట్లా డుతూ ఎన్నో లక్షల మందికి జీవనోపాధి కల్పించి కరోనా కష్టకాలంలో నా దేశాన్ని రక్షించుకోవడానికి నేను ఉన్నానని నిలిచిన గొప్పవ్యక్తి అని కొని యాడారు. అలాంటి గొప్ప వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఇందులో భాగంగా రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో చైతన్య సర్వీస్ సంస్థ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత వ్యాపార దిగ్గజం గొప్ప మానవతావాది రతన్ టాటా

## పోతుగుంట రమేష్ నాయుడు

రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారత్ వ్యాపార దిగ్గజం గొప్ప మానవతావాది రతన్ టాటా గారి మరణం తీరని లోటని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించిన జరిగింది ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ భారత్ ఒక గొప్ప వారిని విలువలతో కూడిన వ్యాపార దిఖాన్ని కోల్పోయిందని వారన్నారు. రతన్ నవల్ టాటా పద్మ విభూషణ్ పద్మ భూషణ్ పురస్కారం అందుకున్న శ్రీ రతన్ టాటా భారతదేశ వాణిజ్య రంగ దిగ్గజం 28 డిసెంబర్ 1937 లో జననం 9 అక్టోబర్ 2024 న తుది శ్వాస విడిచార్నుఉదయాన్నే ఈ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింద్ని ప్రస్తుతం టాటా ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడిగా బాధ్యతలలో ఉన్నారు వీరి మరణం భారతదేశానికి తీరని లోట్ను.టాటా అంటేనే ట్రస్ట్. భూమి ఆకాశం ఉన్నన్ని రోజులు ఆ ట్రస్ట్ పదిలం.విలువలతో కూడిన వ్యాపారం చేస్తూ, వ్యాపారం అంటే కేవలం ఆదాయం మాత్రమే కాదని అభిమానం, ఆత్మీయత అనీ నిరూపిస్తూ.. భారతీయుల గుండెల్లో చెరగని ముద్రవేసిన గొప్ప వ్యాపారవేత్త. నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం. దేశం సంకట స్థితిలో ఉన్నప్పుడు అన్నీ మరిచి ఆపన్న హస్తాన్ని అందించే అచంచల దేశభక్తుడు. పేద మధ్యతరగతి వాళ్ల కష్టాలను దూరం చెయ్యడమే వ్యాపరమని,



ఆదాయం కంటే ఆత్మ సంతృప్తి గొప్పదని నమ్మే మంచి మనసుతో కొట్లాడి భారతీయుల హృదయాలను దోచుకొని గొప్ప లాభాన్ని సంపాదించి ఆ భగవంతుడే ఆశ్చర్యపోయే ప్రేమాభిమానాల మూటలు వెంటబెట్టుకొని వెళ్లిన సిసలైన భారత రత్నంరతన్ టాటాకి కన్నీటి వీడ్కోలు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోచ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టు పోగుల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీ పాపయ్య బిజెపి పార్లమెంటు నాయకులు తోట నగేష్ బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్, బిజెపి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు రమేష్ పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లాలో తక్కువ దరఖాస్తులు



రాజంపేట మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లాలో మద్యం షాపుల కోసం తక్కువ దరఖాస్తులు వచ్చాయని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జోగేంద్ర తెలి పారు. రాజంపేట ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. జిల్లాలో 111షాపులకు గాను 1392 దరఖాస్తులు వచ్చాయన్నారు. రాజంపేటలో 20 కి గాను 132 దరఖాస్తులు వచ్చాయన్నారు. రాజంపేట పట్టణంలో ఒక షాపుకు 5 చొప్పున దరఖాస్తులు వచ్చాయని, ఇతర ప్రాంతాల వారు కూడా వచ్చి ఇక్కడ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

## చికెన్ వ్యర్థాల తరలింపును అరికట్టే వారే లేరా!

**ప్రజా ప్రతినిధులు అధికార వ్యవస్థ పనితీరుపై విమర్శలు**

చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి రాపూరి రోడ్డు సరిహద్దు వెంబడి వెళ్తున్న చికెన్ వ్యర్థాల వాహనాలను రాకుండా చేయవలసిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధుల పైన ఉంది అటు అధికారులు కానీ ఇటు ప్రజా ప్రతినిధులు గాని దానిపైన దృష్టి పెట్టకపోవడం బాధాకరము ఇంత పెద్ద వ్యవస్థలో ఇలాంటి వ్యర్థాలు పోకుండా చేయవలసిన బాధ్యత చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అప్రమత్తత చేసే డిపార్ట్మెంటులో ఉన్నాయి అలాగే పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ దీనిపైన దృష్టి పెట్టవలసి ఉంది .ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులు కూడా ఇలాంటి వ్యర్థాలు తరలించకుండా నిలువరించవలసిన అవసరం ఉంది. కుళ్లిన చికెన్ వ్యర్థాలను తరలించి రొయ్యల చెరువులో వేయడం వలన ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి అని ప్రజలలో భయాందోళనలు ఉన్నాయి ఇటీవల వర్షాలు భారీగా పడటంతో అవి రాపూర్కి వెళ్లే దానికి వీలు కాకపోవడంతో చెర్లోపల్లి రోడ్డు దగ్గర ఉన్న చెక్పోస్ట్ వద్ద వాహనం నిలిపి వాగులో వేస్తునడం చూస్తే వ్యవస్థలో ఎంతవరకు పని చేస్తున్నాయి అని ప్రజలు చర్చించుకుంటున్నారు ప్రజలలో చైతన్యం రావాలి ఇలాంటి వాటిని నిరోధించాలి అని సమాజ సేవకులు హెచ్చరిస్తున్నారు

# అన్నమాచార్య యూనివర్సిటీలో ఉచిత కంటి పరీక్షలు



రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ అన్నమాచార్య యూనివర్సిటీ, రాజంపేటలో ఎన్ఎస్ఎస్ విభాగం డాక్టర్ అగర్వాల్ ఐ క్లీనిక్ సంయుక్తంగా గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని కళ్లు (నేత్రాలు) అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. డాక్టర్ సంతోష్ అగర్వాల్, ఐ క్లీనిక్ వారు మాట్లాడుతూ దృష్టిలోపం ఉన్న వారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించి వైద్యం పొందితే దృష్టిలోపాన్ని నివారించవచ్చున్నారు. కావున విద్యార్థులు దృష్టిలోపం ప్రారంభంలోనే వైద్యుల సలహాలు, సూచనలు తీసుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో యూని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థులు సరియైన పౌష్టికాహారం తీసుకోవడం వలన దృష్టిలోపాన్ని నివారించవచ్చ న్నారు. తమ కళాశాలకు విచ్చేసి విలువైన సలహాలు, సూచనలు అందించినం దుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, ఎన్ఎస్ఎస్ ఇన్చార్జ్ డాక్టర్ ఎల్ ఓబులపతి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలిత, డాక్టర్ బిపి చెన్నయ్య, ఈఈఈ ఎన్ఎస్ఎస్ ఇన్ చార్జ్ టి అరుణ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీచౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లె,మేజర్ న్యూస్ : నీరుగట్టువారి పల్లి నందు వెలిసిన శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా గురువారం అమ్మవారు మహిషాసుర మర్దినీగా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు.ఇందులో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి అపూర్వ స్వాగతం పలికి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయంలో ఆధ్యాత్మిక పండుగ వాతావరణంలో దసరా ఉత్సవాలు జరుగుతున్నా యని. భక్తు లకు ఆలయ కమిటీ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. రోజు దాతల సహకారంతో భక్తులకు అల్పాహారం అందజేయడం శుభ పరిణామమన్నారు.ప్రతి ఏడాది తొగటవీర క్షత్రియులు చౌడేశ్వరి ఆలయంలో అత్యంత వైభవంగా దసరా ఉత్సవాలు నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు. దుర్గాష్టమిని పురస్కరించుకొని ఉదయం నుండి పెద్దసంఖ్యలో భక్తులు శ్రీచౌడేశ్వరి దేవి దేవస్థానానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ,ప్రసాదాలు



స్వీకరించి కృపకు పాత్రులయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండి పవన్ కుమార్,కోశాధికారి రామిశెట్టి రత్నమయ్య,ఉప్పు రామచంద్ర,రామిశెట్టి నీలకంఠ,రామిశెట్టి కృష్ణ (కమాలమర్రి),బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకట్రమణా రెడ్డి,వేమయ్య,మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..



చెన్నూరులో మహిషాసురమర్ధినిగా చౌడేశ్వరి అమ్మవారు



పోరుమామిళ్లలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకారం.



వల్లూరులో కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిషాసుర మర్దిని దేవి అలంకారం..



జమ్మలమడుగులో నవరాత్రుల సందర్భంగా మహిషాసురవర్ధని అలంకారంలో అమ్మవారు.



రాజుపాలెంలో శ్రీ భీమిలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ మహిషాసుర మర్దిని అలంకారం



బ్రహ్మంగారిమఠం శ్రీ ఈశ్వరి దేవి మఠంలో శ్రీ దుర్గా దేవి అమ్మవారు అలంకరణలో

# వైభవంగా కలిసి కలశోత్సవం




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: దసర మహొత్సవంలో భాగంగా బుధవారం రాత్రి మూల నక్షత్రం సందర్భంగా కలిసోత్సవం పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగినట్లు దేవస్థానం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ వెంకటాద్రి స్వామి వారు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు, వేద పండితులు పాల్గొన్నారు. అలాగే గురువారం దుర్గాష్టమి అష్టమ అఖండ స్థాపనం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# భరతమాత ముద్దుబిడ్డ రతన్ టాటా

## ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, యువనాయకులు లక్ష్మిరెడ్డి

కమలాపురం మేజర్‌న్యూస్ : : ప్రపంచం మొత్తం అభినందించే వ్యక్తి భారత జాతి రత్నం రతన్ టాటా మరణించడం అత్యంత దురదృష్టకరమని కమలాపురం ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించారన్నారు ఎంత సంపాదించినా ఒదిగి ఉండాలనేది ఆయన గొప్పతనం అన్నారు తాను సంపాదించిన ఆదాయంలో 70% దేశ ప్రయోజనాలకే ఇచ్చేవారని తెలిపారు లక్షలాదిమంది నిరాశులకు సహాయం చేశాడని తెలిపారు రతన్ టాటా మాట ఇస్తే కట్టుబడే మనిషిగా నిలిచారని కొనియాడారు జీవితాంతం బ్రహ్మచారిగా ఉంటూ ఆదర్శవంతమైన జీవితాన్ని గరిపారని తెలిపారు లక్షల కోట్లు సంపాదించుకునే వీలున్నా, వ్యక్తికంటే దేశం ముఖ్యం అని నమ్మిన వ్యక్తి రతన్ టాటా అని, ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. కార్యక్రమంలో పార్టీ యువ నాయకులు పుత్తా లక్ష్మీరెడ్డి పాల్గొన్నారు.

# ధర్మ రక్షణకు ముందుకు సాగుదాం



కలకడ. మేజర్ న్యూస్ ప్రస్తుత పరిస్థితుల్లో మళ్ళీ ధర్మ రక్షణకు సనాతన ధర్మాన్ని అనుసరించే వ్యక్తులుగా మనమంతా మళ్ళీ ముందుకు సాగాల్సిన అవసరం ఏర్పడిందని జిల్లా ధర్మ రక్షణ కమిటీ కన్వీనర్ , గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు శేషాద్రి నాయుడు , మల్లికార్జున స్వామి, ప్రభాకర మూర్తి ధర్మ రక్షణ సమావేశంలో మాట్లాడుతూ తెలిపారు. మండలంలోని గోపాలపురం సాయిబాబా మందిరం ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వారు విచ్చేసిన ప్రజలు, భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ధర్మం ఆత్మరక్షణలో పడుతోందని, కొన్ని రాజకీయ పార్టీలు ధర్మాన్ని కూడా రాజకీయాల్లోకి లాగేసి వాడుకుంటూ హేళన చేసేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్మ రక్షణ కోసం జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో సభలు నిర్వహించాలని సంకల్పించామని అందులో భాగం గా ధర్మాన్ని ఆచరించి ఆదర్శంగా ఉండే వ్యక్తుల సహకా రంతో ఈరోజు గోపాలపురంలో ధర్మ రక్షణ సమావేశం నిర్వహించామని ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ శేషాద్రి నాయుడు అన్నారు. త్వరలోనే జిల్లా స్థాయి సదస్సు కూడా నిర్వహించాలంటే సనాతన ధర్మ బద్ధులు అందరూ కులాలు పక్కనపెట్టి ఏకతాటిపై రావాలని గుర్రంకొండ సాయిబాబా ప్రాంగణం ఛైర్మన్ ప్రభాకర మూర్తి అన్నారు. గోపాలపురంలో నాగయ్య స్వామి సహకారంతో సభ జరగడం ధర్మ రక్షణకు నాంది అని మహేంద్రమగ్రి పీఠాధిపతి మల్లికార్జున స్వామి అన్నారు. ధర్మరక్షణ సమావేశాల నిర్వహణలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని అవకాశం కల్పించిన పెద్దలకు ధన్యవాదాలు అని బీజేపీ గుర్రంకొండ మండల అధ్యక్షులు రామాంజులు, ధర్మకర్త నాగయ్య స్వామి, జరిగడ్డ తిప్పారెడ్డి స్వామి, లెక్చరర్ రోజారాణి, వేదవతి, రెడ్డిరాణి, నాగరాజ నాయుడు తదితరులు వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు, భజన మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆనంద్ ఫౌండేషన్ చైర్మన్ శేషాద్రి నాయుడు నడుము మోకాళ్ళు ఇతర నొప్పులు ఉన్న వృద్ధులకు ఆయుర్వేద పట్టీలు, ఆయిల్ సాచెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. నాగయ్య స్వామి ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేశారు.

# రతన్ టాటా చిత్రపటానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరు పట్టణంలోని టోల్ గేట్ వద్ద ఉన్న శ్రీ మహాత్మా గాంధీ విగ్రహం వద్ద భారత వ్యాపార దిగ్గజం గొప్ప మానవతా వాది "రతన్ టాటా" మరణం తీరని లోటని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ ఒక గొప్ప వారిని విలువలతో కూడిన వ్యాపార దిగ్గజాన్ని కోల్పోయిందన్నారు., రతన్ టాటా పద్మ విభూషణ్ , పద్మ భూషణ్ పురస్కారం అందుకున్న రతన్ టాటా భారతదేశ వాణిజ్య రంగ దిగ్గజం 28 డిసెంబర్ 1937 లో జననం 09 అక్టోబర్ 2024న తుది శ్వాస విడిచారు. ఉదయాన్నే ఈ వార్త నా మనసును కలించి వేసిందన్నారు.ప్రస్తుతం టాటా ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడిగా బాధ్యత లలో ఉన్నారు వీరి మరణం భారతదేశానికి తీరని లోటు టాటా అంటేనే ట్రస్ట్. భూమి – ఆకాశం ఉన్నన్ని రోజులు ఆ ట్రస్ట్ పదిలం. విలువలతో కూడిన వ్యాపారం చేస్తూ, వ్యాపారం అంటే కేవలం ఆదాయం మాత్రమే కాదని అభిమానం, ఆత్మీయత అనీ నిరూపించి భారతీయుల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్న గొప్ప వ్యాపారవేత్త రతన్ టాటా అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వరం.. సీతాఫలం..

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: ప్రకృతి పరంగా లభించే వల్ల ఆరోగ్యం ఎంతో శ్రేయస్కరంగా ఉంటుంది.. సీజన్ పరంగా వచ్చే పండ్లను తినడం వల్ల ఆరోగ్యం కూడా ఉదుటపడుతుంది. సీజన్ పరంగా వచ్చే పండ్లలో సీతాఫలం ఒకటి వీటిని మధుర ఫలంగా ప్రకృతి పరంగా ప్రజలు భావిస్తారు. ప్రస్తుతం సీజన్ రావడంతో అవి మార్కెట్లో దర్శనమిస్తున్నాయి. మామిడి, రేగుపండ్లు, గంగిరేగుపండ్లు, నేరేడు, తాటి ముంజలు వీటితోపాటు సీతాఫలం సీజన్ పరంగా వస్తుంది. సీతా పండ్లను చూస్తే ప్రతి ఒక్కరికి నోరూరిస్తుంది. సీతాఫలం మంచి రుచికరమైన పదార్థం వీటిలో కాల్షియం సమృద్ధిగా ఉంటుంది విటమిన్ సి కూడా సమృద్ధిగా దొరుకుతుంది. ఆహారం తేలిగ్గా జీర్ణం అయ్యేందుకు దీనిలో ఉన్న పీచు పదార్థం ఎంతో తోడ్పడుతుంది అంతే కాకుండా అల్సర్లను నయం చేస్తుంది వీటిలో అనేక సూక్ష్మ పోషకాలు ఉన్నందున ఆరోగ్యానికి మిక్కిలి దోహదపడతాయి. భారత దేశంలో సీతాఫల్ అనే ఈ రుచికరమైన ఉష్ణ మండల పండు ప్రత్యేకమైన రుచి కంటే ఎక్కువ అందిస్తుంది. అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడా లోడ్ చేయబడుతుంది. గొప్ప పోషక విలువలు భిన్న ఉపయోగాలు సంభావ్య దుష్ప్రభావాలపై వెలుగునిస్తుంది. సీతాఫలం అనేక ప్రయోజనాలు కల్పిస్తుంది. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడానికి పోషక విలువలు కలిగిన వాటిలో సీతాఫలం ఒకటి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. సీతాఫలం లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ తో పోరాడుతాయి. సీతాఫలం పండులో అధిక ఫైబర్ కంటెంట్ ఉంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. జీర్ణాశయంలోని బ్యాక్టీరియాను పోషించడంలో సహాయపడుతుంది.



సీతఫలంలో ఉండే బి సిక్స్ మానసిక స్థితిని అంతరించడంలో సహాయపడుతుంది. అలాగే సీతాఫలం లోని పొటాషియం మెగ్నీషియం పుష్కలంగా ఉన్నాయి. ఆరోగ్యానికి రెండు ఖనిజాలు పొటాషియం సోడియం సమతుల్యం చేయడం ద్వారా రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇలా ఎన్నో ప్రయోజనాలు కలిగిన సీతాఫలం సాగు పరంగా కూడా రైతులకు ఎంతో ఉపకరిస్తుంది. ఇలాంటి ప్రాయోజిత సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# దేశంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ

### ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసేంతవరకు ఉద్యమం కొనసాగిస్తాం

### రాష్ట్ర కార్యదర్శి పి.వి. సుందరరామ రాజు

కడప సిటి, మేజర్‌న్యూస్: దేశంలో రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ(ఏఐఎఫ్ బి) అవతరిస్తుందని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి సుందరరామరాజు పిలుపు నిచ్చా రు గురువారం రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ అధ్యక్షతన కడప నగరంలోని ఐఎంఏ హాల్ నందు జరిగిన రాయలసీమ జోన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో ప్రొద్దుటూరుకు చెందిన ఒంటెద్దు ప్రదీప్ రెడ్డికి కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఒంటెద్దు ప్రదీప్ రెడ్డి రాకతో తమ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాయలసీమ వ్యాప్తంగా బలోపేతం అవుతుందని చెప్పారు అంతే కాకుండా ఆయన ఆధ్వర్యం లో కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ముందుండి పోరాటం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రిలలో ఎక్కువమంది రాయలసీమ వాసులై ఉండి కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు చిత్తశుద్ధితో పనిచేయలేకపో యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు మూడు ప్రదేశాలలో శంకుస్థాపనలు చేసి కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వృధా చేయడం తప్ప, నిరుద్యోగుల పట్ల, కడప జిల్లా అభివృద్ధి పట్ల ఎటువంటి ప్రేమ లేదని వారు ఆరోపించారు. ఎన్నికల సమయంలో కేవలం ఓట్లు దండుకోవడానికి ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి తీరా అధికారం లోకి




వచ్చాక పరిశ్రమ ఉసే లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ఒంటెద్దు ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ నా మీద నమ్మకంతో, నన్ను పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని కచ్చితంగా రాయలసీమలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీబలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు అంతే కాకుండా కడప ఉక్కు పరిశ్రమ పైన, పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పైన, కడప బెంగుళూరు రైల్వే పనుల పైన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ముందుండి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీరం సుభాష్ చంద్ర రెడ్డి, అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కార్యదర్శిలు కోటపాటి సుబ్బమ్మ, హిమబిందు, డాక్టర్ జివి సుబ్బయ్య అడ్వకేటు, అనంతపురం నుండి పృథ్వి, సత్యసాయి నుండి పోతులయ్య, విద్యార్థి బ్లాక్ కడప జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాల్లో ఉన్నప్పుడు జీవితాంతం మాతో ఉండేవారు

### మామిళ్ళ వెంకట క్రిష్ణయ్య మృతి అత్యంత బాధాకరం - మామిళ్ళ వెంకట క్రిష్ణయ్య మృతికి రెడ్యం రవి ప్రకాష్ సంతాపం

ఖాజీపేట, మేజర్‌న్యూస్: మండలం కేంద్రమైన ఖాజీపేటలోని అగ్రహారంకు చెందిన మామిళ్ళ.వెంకట కృష్ణయ్య(58) పాణ్యం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ ప్రస్తుతం నంద్యాలలో స్థిర పడ్డారు. మామిళ్ళ.వెంకట కృష్ణయ్య తీవ్ర అనారోగ్యంతో కర్నూల్ కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించారు. కృష్ణయ్య మృతదేహాన్ని అగ్రహారంలోని వారి గృహానికి తెచ్చారు. వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ప్రముఖ సీనియర్ నేత కీ. శే. కలసపాటి సత్య నారాయణ రావు (సత్యమయ్య స్వామి) కుమారుడు కలసపాటి రవి ప్రకాష్ నారాయణ రావు లు గురువారం ఉదయం వెంకట కృష్ణయ్య మృత దేహంపై పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి సంతాపం వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం వారు మాట్లాడుతూ వెంకట కృష్ణయ్య రాజకీయాలలో ఉన్నప్పుడు, ఉద్యోగిగా ఉన్నప్పుడు సైతం జీవితాంతం మాతో ఉండేవారని అన్నారు. మంచి మనిషి కృష్ణయ్య మరణం



కలసపాటి, రెడ్యం కుటుంబాలకు తీరని లోటు అని, దీనిని తాము జీర్ణించుకోలేక పోతున్నామని వారు ఆవేదన వ్యక్తపరిచారు. మామిళ్ళ కుటుంబానికి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ధైర్యము ఆత్మ స్థైర్యం, మనో నిబ్బరం ఇవ్వాలని ప్రార్థించినట్లు రెడ్యం, రవి ప్రకాష్ లు తెలిపారు.

# రెగ్యులర్ ఆర్‌జెడిని నియమించాలి

### రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు




కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రాయలసీమ ప్రాంత రీజనల్ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న రవి అక్రమాలపై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని, అలాగే రెగ్యులర్ ఆర్‌జెడిని నియమించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం (పి ఎస్ యు) రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలకు పైగా కడప నగరం, పెండ్లి మర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గా ఉన్న రవి జిల్లాలోని ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను శాసిస్తున్నారని ఆరోపించారు ప్రిన్సిపల్ గా ఉంటూ ఇన్చార్జి డి.ఈ.ఓ, ఆర్ఐఓ, ఆర్‌జెడిగా వివిధ ఉన్నత పదవుల్లో జిల్లా అధికారిగా విధులు నిర్వహిస్తూ అనేక అక్రమాలకు పాల్పడినట్లు ప్రచారం జరుగుతోందని తెలిపారు. ఈయన డిఈవో గా ఉన్నప్పుడు ఏయిడెడ్ కళాశాలలో టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు, ఆర్ఐఓగా ఉన్నప్పుడు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో పర్మిషన్లు విషయంలో అక్రమాలకు పాల్పడినట్లు, ఇంటర్ మీడియట్ పబ్లిక్ పరీక్షల కేంద్రాలు కేటాయించడంలో, పరీక్షల పేపర్స్ రుద్దడంలో కూడా అవినీతి జరిగినట్లు ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో పిఎస్‌యు నాయకులు నరేంద్ర, అయ్యన్న, గోపి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు

### గైనకాలజిస్ట్ డాక్టర్ మృదుల



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నందు గైనకాలజిస్ట్ డాక్టర్ మృదుల ఆధ్వర్యంలో గురువారం గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ నాగేంద్ర మాట్లాడుతూ ప్రధానమంత్రి మాతృ శిశు సంక్షేమ పథకం కింద ప్రతి నెల 9వ తేదీ ఉచిత స్కానింగ్ పరీక్షలు డాక్టర్ మృదుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ప్రజల ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ లక్ష్మి, ఏఎన్ఎంలు, హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "వృద్ధాశ్రమాలు, స్వదర్‌హెూమ్‌లను తనిఖీ చేసిన మా అమ్మ ఒడి, శిశు సంరక్షణ సంస్థ



కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారంగా, ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కడప నగరంలో గల బృందా ఓల్డ్ ఏజ్ హెూమ్, చౌడమ్మ ఓల్డ్ ఏజ్ హెూమ్, మా అమ్మ ఒడి, కొండాయపల్లెలో ఉన్న శక్తి సదన్, వివేకానంద నగర్‌లో ఉన్న శక్తి సదన్, ఆజాద్ నగర్లో గల బృందా ఓల్డ్ ఏజ్ హెూమ్లను విజిట్ చేయడం జరిగినది. వంటశాలను, వసతి గదులను, డైనింగ్ హాలును, స్టోర్ రూములను, పరిసరాలను పరిశీలించడం జరిగినది, తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, మొదలు అంశాలను వివరించారు, ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, పిల్లలు, మహిళలు మరియు సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.